TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN TELANGANA సంపుటి : 1 సంచిక: 09 2-6-2025 సోమవారం పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన తాళ్ల వెంకటేష్ యాదవ్



విజయవాడ,సందేశం టైమ్స్: గుంటూరు జిల్లా టిడిపి నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలసి, గుంటూరు జిల్లాలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు మిగిలిన ఎమ్మెల్యేలు అందరూ చేస్తున్న అభివృద్ధి పనుల శంకర్ విలాస్ బ్రిడ్జి, మూడు వంతెనలు, గుంటూరు ఛానెల్, ఆసుపత్రి , ముఖ్యంగా అన్ని ప్రాంతాలలో రోడ్లుకు సహకారం అందిస్తునందుకు ధన్యవాదములు తెలియ జేస్తూ, అలాగే రాష్ట్రంలో బీసీ లకు నామినేటెడ్ పదవులలో పెద్దపీట వేస్తునందుకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్త వైఎస్సార్సీపీ గుండాల చేతిలో మరణించిన తోట చంద్రయ్య కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పటం జరిగింది. అదే సమయంలో ముఖ్యమంత్రి తాళ్ళ వెంకటేష్ యాదవ్ ని ఎలక్షన్లు సమయంలో బాగా కష్టపడి పని చేసావు అని అభినందించారు అని తెలియజేయటం జరిగినది.

అలాగే సూపర్ సిక్స్ పథకాలు లో ఒకటొకటిగా అమలు చేస్తున్న నందుకు ధన్యవాదాలు తెలియజేయటం జరిగినది.

## ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం



హైదరాబాద్,సందేశం టైమ్స్ : ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు.

## తెలంగాణ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు

### హైదరాబాద్ అనుభవం నా జీవితంలో మరపురానిది అవకాశం వస్తే మళ్ళీ హైదరాబాద్ వస్తా



హైదరాబాద్,సందేశం టైమ్స్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మిస్ వరల్డ్ 2025 విజేత ఒపల్ సూచత (థాయిలాండ్). హైదరాబాద్ హోటల్ ట్రిడెంట్ లో ఆమె మాట్లాడుతూ మిస్ వరల్డ్ నిర్వహనకు ప్రభుత్వం అందించిన సపోర్ట్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఎంతో అందమైన నగరం. ఇక్కడి ప్రజలు ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. ఇంత అద్భుతమైన అనుభవం పొందడం నా జీవితంలో మరపురాని మధుర జ్ఞాపకం, అని ఆమె అన్నారు.

మిగతా 2లో...

## టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మల్లు రవి బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్,సందేశం టైమ్స్: టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు (ఆదివారం) సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ చైర్మన్ జి చిన్నారెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎంపీలు బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్ ), వంశీ కృష్ణ (అచ్చంపేట ), వీర్లపల్లి శంకరయ్య (షాద్‌నగర్) , రాజేష్‌రెడ్డి ( నాగర్ కర్నూల్ ) మేఘారెడ్డి (వనపర్తి ), కసిరెడ్డి నారాయణ రెడ్డి (కల్వకుర్తి ), శ్రీహరి ముదిరాజ్ (మక్తల్ ), మలరెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం ) శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఎంపీ మల్లు రవికి శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో టాప్‌లేని కారులో ఊరేగింపుగా గాంధీభవన్ చేరుకున్నారు. గాంధీభవన్ వద్ద కూడా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ డప్పులు వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం..

సందేశం టైమ్స్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సర్వీస్ పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ విభాగాలలో వారి సేవలకు గాను అధికారులకు ఈ పతకాలను ప్రదానం చేశారు.పోలీస్ శాఖలో పనిచేస్తున్న గ్రేహౌండ్స్ యూనిట్‌లోని తొమ్మిది మందికి శౌర్య పతకం, 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మందికి ఉత్తమ సేవా పతకం, 47 మందికి కఠిన సేవా పతకం, 461 మందికి సాధారణ సేవా పతకం లభించాయి.అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా పతకం, 17 మందికి సేవా పతకాలు లభించాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఒకరికి ఉత్తమ సేవా పతకం, మరో ఐదుగురికి సాధారణ సేవా పతకాలు లభించాయి.డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసులో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 14 మందికి సాధారణ సేవా పతకం లభించింది.

## జీహెచ్‌ఎంసీ టెండర్లను రద్దు చేయాలని కోరుతూ రేవంత్ కు కవిత లేఖ



హైదరాబాద్,సందేశం టైమ్స్ : మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మెల్సీ కవిత సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు. ఆ సంస్థకు హైదరాబాద్ రెండు షోరూములు మాత్రమే ఉన్నాయి.. ఆ షోరూంలో నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు.. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూముల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా.. వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని, ఇప్పుడు తొమ్మిది జోన్‌ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు.

మిగతా 2లో...

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు చీఫ్ గెస్ట్ గా జపాన్ బృందం

హైదరాబాద్, సందేశం టైమ్స్: తెలంగాణ అవతరణ దినోత్సవం నేపథ్యంలో రేపు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ వేడుకలు నాంపల్లి గన్ పార్క్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించనున్నారు.. ఈ మేరకు ఘనంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.రేపు పరేడ్ గ్రౌండ్స్లో జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు స్పెషల్ గెస్ట్‌లుగా జపాన్ ప్రతినిధిబృందం హాజరవనుంది.ఈ నేపథ్యంలో జపాన్లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం తో ఆదివారం హైదరాబాద్కు చేరుకున్నారు. రేపు పరేడ్ గ్రౌండ్స్లో ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పాటు వేడుకలకు ఈ బృందం హాజరుకానుంది.అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్లో తెలంగాణ, కితాక్యూషూ పరస్పర సహకార ఒప్పందం చేసుకుంటాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా కితాక్యూషూ సిటీని సందర్శించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా హైదరాబాద్కు రావాలని మేయర్‌ను సీఎం ఆహ్వానించారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న సిటీ కితక్యూషూ.. గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. హైదరాబాద్ నగరంలో సైతం కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కీలక ఎంవోయూలు చేసుకునే అవకాశం కన్పిస్తోంది.

# రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు కన్నా





సత్తెనపల్లి,సందేశం టైమ్స్: కరికల్లు మరియు పెద నెమలిపురి గ్రామాలలో మరియు సత్తెనపల్లి పట్టణం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునః ప్రారంభం కార్యక్రమాన్ని ప్రారంభించిన సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు.ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారు.ఎప్పుడు వాహనం రేషన్ వస్తుందో తెలియక పనులు మానుకుని ఇంటిదగ్గర ఎదురుచూస్తూ ఉండేవారు.ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించింది.ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా సరుకులు పంపిణీ చేస్తాం. నియోజకవర్గ మరియు పట్టణంలోని రేషన్ షాప్ ల లో వృద్ధులకు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందించారు. ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి, ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం




నరసరావుపేట,సందేశం టైమ్స్ : భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, వై భారత్ గుంటూరు మరియు డిపార్ట్మెంట్ అఫ్ స్పోర్ట్స్, సబ్ సెంటర్ పల్నాడు జిల్లా సంయుక్త అద్వర్యం లో ఫిట్నెస్, వెల్ నెస్, పర్యావరణ పరిరక్షణ థీమ్ తో ఆదివారం నాడు కోడెల శివ ప్రసాద్ స్టేడియం లో జరిగిన సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరైన గుంటూరు జిల్లా డీఏడీవో నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ముఖ్యంగా యువత లో ఫిట్నెస్ పై అవగాహనా పెంచేందుకై ఫిట్ ఇండియా మూవ్మెంట్ లో భాగంగా ఈ ఆదివారం



సైకిల్ తో అనే కార్యక్రం దేశవ్యాప్తం 25 వ సారి నిర్వహిస్తున్నామని అలాగే ఈ కార్యక్రమం ఆరోగ్యకర జీవన విధానంకు సైకిల్ వాడకం సహరించడమే కాకుండా, కాలుష్యం తగ్గి పర్యావరణం మెరుగుపడటానికి ఎంతో దోహద పడుతుందని అన్నారు. నరసరావుపేట ముఖ్య వీధులలో సైకిల్ తొక్కుతూ యువత ఉత్సహం గా పాల్గొన్న ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ కోచ్ మద్దాల సైదా రావు, బాస్కెట్ బాల్ కోచ్ చావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మేడం వారి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల



సత్తెనపల్లి,సందేశం టైమ్స్: నరసరావుపేట కాసు కన్వెన్షన్ హాల్ నందు నకరికల్లు మండలం నరసింగపాడు గ్రామానికి చెందిన మేడం వెంకటేశ్వర్ రెడ్డి వెంకట సుజాత ల కుమార్తె వెంకట మనస్విని నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వారి తండ్రి డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ షాపులు ప్రారంభించిన గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు



సత్తెనపల్లి,సందేశం టైమ్స్: సత్తెనపల్లి మండలంలో పాకలపాడు మరియు రెంటపాళ్ళ గ్రామంలో కొత్త రేషన్ షాపులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు మరియు మండల పార్టీ ప్రెసిడెంట్ ఆళ్ల అమరేశ్వర రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కమిటీనేని శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ కొణికినేని సత్యనారాయణ, సత్తెనపల్లి మండల జనసేన నాయకులు రామ సైదులు, మక్కపాటి భాస్కరావు, చెన్నమల్లు బాబు, ఎకుల రాజశేఖర్, తోట శ్రీనివాస్, షేక్ నానేసాహెబ్, సదనం హరి, తోట అంబిక, కందిమల్ల రజిని మరియు వివిధ హోదాలో వున మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి వారి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా



రాజుపాలెం,సందేశం టైమ్స్ : రాజుపాలెం మండలం పెద నెమలిపూరి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు

థాయిలాండ్‌కు ఇది మొట్టమొదటి మిస్ వరల్డ్ క్రోన్ అని ఈ క్రౌన్ గెలుచుకోవడం నాకు గర్వకారణం మాత్రమే కాక, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను అని ఆమె తెలిపారు. నా దేశ ప్రజలతో పాటు, హైదరాబాద్‌లో మా కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటాను," అని ఆమె చెప్పారు. క్రోన్ ప్రకటంచిన క్షణం ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఆమె చెప్పారు. లక్ష్యం నిర్ధారించుకొని కష్టపడితే తప్పకుండ విజయం సాధిస్తారని ఆమె అన్నారు. ఇది నా ఒక్క దాని గెలుపు కాదని ప్రతి కంటెస్టెంట్ అదేవిధంగా వారి పర్పస్ గెలుపు అని ఆమె తన గెలుపును అభివర్ణించారు.

బ్యూటీ విత్ పర్పస్ – సేవా కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తా

నేను గత మూడేళ్లుగా థాయిలాండ్లో బ్రెస్ట్ కాన్సర్ అవగాహనపై పని చేస్తూ ఫండ్ రైసింగ్ చేస్తున్నాని అన్నారు. ఇక పై తన పర్పస్ ప్రాజెక్ట్ తో పాటు ఇతర కంటెస్టెంట్స్ పర్పస్ ప్రాజెక్ట్స్ పై మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని అదే మహిళా సాధికారత, సమస్యలపై పనిచేస్తానన్నారు. తన సేవకార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించునున్నట్లు ఆమె పేరక్కొన్నారు.

సంప్రదాయానికి ప్రతిరూపం తెలంగాణ

తెలంగాణ ప్రజల ఆతిథ్యం మార్చలేనిదని, వారు చూపించిన ప్రేమ అభిమానం ఎప్పటికి మదిలో నిలిచిపోతాయాన్నారు. ఇక్కడి కలలు, సంప్రదాయాలు, డాన్స్, మ్యూజిక్ ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. రామప్ప, చార్మినార్ నిర్మాణం విస్తుపోయేలా చేసిందని ఇది కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం అని ఆమె అన్నారు. అదే విధంగా రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో బాగుందని బాహుబలి సెట్ నచ్చిందని అన్నారు. ఇక్కడ మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన '%ూష్ట్రవ ుఝఎం%' గొప్ప ఆవిష్కరణ. మహిళలు విద్య, వైద్య, ఐటీ, మొదలైన రంగాల్లో ఆవిష్కరణలు అభినందనీయం అన్నారు.

హైదరాబాద్ అనుభవం జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం

"హైదరాబాద్‌లో గడిపిన ప్రతి క్షణం తనకు మాత్రమే కాదు, తన తోటి కంటెస్టెంట్స్‌కు కూడా మరచిపోలేని అనుభవం అన్నారు. అవకాశమిస్తే మళ్లీ హైదరాబాద్ తప్పకుండ వస్తానని మిస్ వరల్డ్ ఒపల్ సూచత అన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఎయిర్‌పోర్ట్‌లో దిగిన క్షణం నుంచే ప్రభుత్వం అందించిన హాస్పిటాలిటీ అద్భుతంగా ఉంది. పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఎంతో శ్రమించారాని వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహించిన తీరు అందించిన సహకారం చిరస్మరణీయమన్నారు. మిస్ వరల్డ్ తరఫున, థాయిలాండ్ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఒపల్ సూచత చెప్పారు.

# ఆటో ప్రయాణికులకు జాగ్రత్తలు చెప్పిన ఎమ్మెల్యే డా"చదలవాడ



నరసరావుపేట,సందేశం టైమ్స్: నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలను ఆప్యాయంగా పలకరించారు అనంతరం ఆటోలో నలుగురికి మించి ప్రయాణం చేయటం ప్రమాదకరమని ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు తెలిపారు ఆటోలో నలుగురు మించి ఎక్కనివ్వరాదని ఆటో డ్రైవర్ను కోరారు.

# జీహెచ్ఎంసీ టెండర్లను రద్దు చేయాలని కోరుతూ రేవంత్ కు కవిత లేఖ

అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదన్నారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారని గుర్తుకు చేశారు.అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుందని సూచించారు.

# విద్యుత్ సరఫరా మెరుగుకు కసరత్తు

**♦ విద్యుత్ సరఫరా ♦ మెరుగుకు కసరత్తు**
**♦ ఎక్కడికక్కడే ఫీడర్ల విభజన**
**♦ కొత్తగా సబ్ స్టేషన్ల నిర్మాణం**
**♦ జూన్ నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి ఈపీడీసీఎల్ అధికారుల ప్రణాళిక**



సందేశం టైమ్స్: ఉమ్మడి విశాఖ జిల్లాలో విద్యుత్ సరఫరా మెరుగుకు ఈపీడీసీఎల్ అధికారులు విస్తృతంగా పనులు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ సిస్టమ్ (ఆర్డీఎస్ఎస్) కింద నిధులు మంజూరు చేయడంతో గడువులోగా ఆయా పనులను పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎక్కడైతే విద్యుత్ లోడ్ అధికంగా పడుతుందో గుర్తించి ఆయా ఫీడర్లపై భారాన్ని తగ్గించి కొత్త ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారు. భీమునిపట్నం నియోజకవర్గంలో గంధవరం, పాంద్రంకి, పెద్దిపాలెం, కోరాడ , శిర్లపాలెం, గోస్తనీ, వెల్లంకి, శొంఠ్యాం, రేవిడి, రెడ్డిపల్లిల్లో కొత్త ఫీడర్లు పెడుతున్నారు. వీటికి సుమారు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్లను వెచ్చిస్తున్నారు. వీటిలో కొన్ని పనులు ఇప్పటికే పూర్తికాగా మరికొన్ని జూన్ 10వ తేదీ నాటికి పూర్తి కానున్నాయి. వీటన్నింటినీ జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు విశాఖ సర్కిల్ ఎస్ఈ శ్యామ్‌బాబు తెలిపారు. అలాగే వేసవిలో విద్యుత్ సరఫరా మెరుగుకు చిల్లపేట, సుద్దగెడ్డ, తెన్నేటి నగర్, కూర్మన్నపాలెం, తదితర ప్రాంతాల్లో ఐదు కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, వీటికి ఒక్కోదానికి రూ.3.5 కోట్లు వెచ్చించామన్నారు. అనకాపల్లి డివిజన్ విషయానికి వస్తే 61 విద్యుత్ ఫీడర్లలో 43 ఫీడర్లను కేవలం వ్యవసాయ కనెక్షన్ కోసం ప్రత్యేకంగా విభజిస్తున్నారు. సాధారణ గృహ విద్యుత్ అవసరాల కోసం అదనపు ఫీడర్లను పెడుతున్నారు. ఈ పనుల కోసం సుమారు రూ.125.5 కోట్లు వెచ్చిస్తున్నారు. ఈ పనులు చేపట్టడానికి వారంలో ఒకటి రెండు రోజులు విద్యుత్ సరఫరాను కొద్ది గంటలపాటు నిలిపివేస్తున్నారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా ముందుగానే ప్రజలకు తెలియజేస్తున్నారు. ఎలమంచిలిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఈ పనులు నిర్వహించడానికి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.10 గంటల వరకు, ఆ తరువాత మళ్లీ 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మొత్తం సుమారు ఏడు గంటల పాటు పనులు చేపట్టారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అలాగే అచ్యుతాపురం మండంలోని వెదురువాడ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ముందుగానే ప్రకటించారు. అయితే రాత్రి 7.30 గంటల వరకు పనులు జరగడం వల్ల మరో రెండు గంటలు అదనంగా సరఫరా నిలిపివేయాల్సి వచ్చిందని అనకాపల్లి డివిజన్ ఈఈ రాజశేఖర్ తెలిపారు. టవర్ల పైనుంచి విద్యుత్ వైర్లను లాగడం వల్ల ఎక్కువ సమయం పట్టిందన్నారు. ఇప్పుడు ఈ పనులు చేపట్టడం వల్ల వచ్చే పదేళ్ల వరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతామని పేర్కొన్నారు. వాస్తవానికి ప్రతి నిర్వహణ పనుల కోసం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తారని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టడం వల్ల ఇంకో రోజు సరఫరా ఆగుతోందని వివరించారు. డిమాండ్‌కు తగినంత విద్యుత్ సరఫరా ఉందని, పనులు పూర్తయిన తరువాత 24/7 సరఫరా జరుగుతుందన్నారు.

# పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాలు

సందేశం టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాలు రేపటి నుంచి తిరిగి తెరు చుకునేలా అన్ని ఏర్పాట్లు చేసింది. ఏలూరు జిల్లాలో 1,123, పశ్చిమలో 1,052 దుకాణాలను ప్రారంభిస్తారు. వీటి ద్వారానే వినియోగదారులందరికీ సరుకులు అందజే స్తారు. ఈపోస్ యంత్రాలను డీలర్లకు అందజేశారు. వినియోగదారుల సంఖ్యను బట్టి కావాల్సిన సరుకు లను కేటాయించారు. శనివారం నాటికే సరుకంతా దుకాణాలకు చేరేలా చర్యలు తీసుకో వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు కొంతమందికి అనువుగా వున్న రేషన్ సరఫరా వాహనాలను ఇప్పటికే తొలగించి వాటిలో వున్న ఎలక్ట్రానిక్ కాటా, బయోమెట్రిక్ యంత్రం, ఇతరత్రా రెవెన్యూ అధికారులు స్వాధీన పర్చుకున్నారు. వాటినే డీలర్లకు అందించారు. సాధ్యమైనంత మేర రేషన్ దుకాణాలు అన్నింటిని ఆదివారం ఆట్టహాసంగా ప్రారంభించాలని అంతర్గత ఆదేశాలు వెలువడ్డాయి. కూటమి పక్షాలకు చెందిన నేతల ద్వారా ఆయా రేషన్ దుకాణాలు ప్రారంభించా లని సూచించారు. ఆ మేరకు ఇప్పుడు డీలర్లంతా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**కొత్త సరుకంటూ లేదు**

ఎప్పటి మాదిరిగానే ఈసారీ బియ్యం, పంచ దార తోనే సరిబెట్టబోతున్నారు. గత ఫిబ్రవరిలో కందిపప్పు, మైదా అదనంగా అందించినా ఆ తర్వాత నెల నుంచి వాటి సరఫరా నిలిపివేశారు. వినియో గదారులంతా కందిపప్పు తక్కువ రేటుకు కార్డుపై అందించాలని అప్పటి నుంచి అభ్యర్థిస్తూ వచ్చారు. కానీ సర్కారు ఆ వైపు తొంగి చూడలేదు. దీనికి తోడు రేషన్ దుకాణాల్లో విలేజ్ మాల్స్ తలపించేలా నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంచుతామని మరో ప్రకటన చేశారు.

# ఇసుక లారీలతో భయాందోళన చెందుతున్నాం



ద్రాక్షారామ, సందేశం టైమ్స్ : ఇసుకలారీల వేగంతో భయాందోళన చెందుతున్నా మని నిరసన తెలిపారు. చీమల దిబ్బ వద్ద వేగాయమ్మపేట, వెంకటాయపాలెం సర్పంచ్‌లు, గ్రామస్తులు, రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిపారు. వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఈసందర్భ ంగా సర్పంచ్‌లు అంబటి తుకారాం, యల్లమల్లి సతీష్‌కుమారి, రైతుకూలీ సంఘం నాయకుడు వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడారు. చీమలదిబ్బ వద్ద ఇసుక లారీలు మితిమీరిన వేగంతో వెళుతుండటంతో తరచూ ప్రయాణీకులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపించారు. ఒక మహిళ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా కాలువగట్టు ఉండటంతో రోడ్డు కుంగిపోతోందన్నారు. అధికలోడుతో వెళ్లే వాహనాల రాకపోకలను అధికారులు కట్టడి చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో చీమలదిబ్బ గ్రామస్తులు అనుసూరి వెంకటరమణ, ఇళ్ల సత్యనారాయణ, ఇళ్ల గణపతి, కోడి అర్జనుడు, మాజీ ఎంపీటీసీ దడాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనన ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఇవ్వాలి

సింగరాయకొండ,సందేశం టైమ్స్ : మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లోని చి న్నారులకు వెంటనే జనన ధ్రువీకరణ పత్రాల ను మంజూరు చేయాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ రవిని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. ఐదేళ్లు నిండి నా పుట్టినరోజు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు లేక పోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను హెచ్ ఎంలు అగ్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మ య్య టంగుటూరు మండలం తూ ర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయం లో మంత్రిని కలిసి వివరించారు. ఆయనకు వి నతిపత్రం సమర్పించారు. చిన్నారులు అంగన్ వాడీ కేంద్రాలు. పాఠశాలల్లో ప్రవేశాలు పొంద లేకపోతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందించారు. వెంటనే ఆర్డీవో, తహసీల్దార్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. త్వరిత గతిన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయా లని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల వెంకట్రావు, నర్రా రాంబాబు ఉన్నారు.

# ఆర్టీసీ సిబ్బంది తీరుపై మహిళల నిరసన



ఆమదాలవలస,సందేశం టైమ్స్: లొద్దలపేట గ్రామానికి చెందిన మహిళలు, విద్యా ర్థులు ఆర్టీసీ సిబ్బంది తీరుపై రాత్రి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రతిరోజూ రాత్రి ఏడు గంటల సమయంలో శ్రీకాకుళం నుంచి తా డివలస గ్రామానికి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు లొద్దలపేట గ్రామం మీదుగా వెళ్తుంది. ఈ క్రమంలో తాడివలస వెళ్తున్న ఆర్టీసీ బస్సులో లొద్దలపేట గ్రామానికి చెందిన కొంతమంది మహి ళలు, విద్యార్థులు శ్రీకాకుళం ఎక్కారు. అయితే ఈ బస్సు లొద్దల పేట గ్రామానికి వెళ్లకుండా, ఆ గ్రామ జంక్షన్‌లో వారిని బలవంతం గా దించేశారు. దీంతో చిమ్మచీకటిలో బిక్కుబిక్కుమంటూ గ్రామా నికి చేరుకుని జరిగిన విషయాన్ని గ్రామస్థులకు తెలిపారు. దీంతో గ్రామానికి చెందిన కొంతమంది ప్రయాణికులతో జంక్షన్‌కు చేరు కున్నారు. తాడివలస వెళ్లిన బస్సు తిరిగి వస్తుండగా.. తమ గ్రామం వద్ద అడ్డుకుని నిరసన తెలిపారు. బస్సు ముందు బైఠాయించిన నినాదాలు చేశారు. ఇప్పటికైనా సిబ్బంది తీరు మారకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# నాన్నమ్మపై మనుమల దాడి

శ్రీకాకుళం క్రైం(మా ఊరి వార్త): నాన్నమ్మపై మనుమడు, మను మరాలు దాడి చేసిన ఘటన శ్రీకాకుళం నగరంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని పీఎన్ కాలనీ నాయుడుచెరువు గట్టు వద్ద టి.రమణమ్మ అనే వృద్ధురాలు నివాసం ఉంటోంది. పక్కనే ఉంటున్న కుమారుడి పిల్లలైన మనుమడు, మనుమరాలితో బాతురూమ్ నీరు బయటకు వస్తుండడంతో వారిని నిల దీసింది. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో వారిరువురు రమణమ్మపై దాడికి దిగారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు టూ టౌన్ సీఐ ఈశ్వరరావు కేసు నమోదు చేశారు.

# 'అయ్యో'రు!




సందేశం టైమ్స్: దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులైన ఉపాధ్యాయులపై విద్యాశాఖకు కనికరం కరువైంది. ప్రాధాన్యత కేటగిరీలో చేర్చి బదిలీల్లో ప్రథమ స్థానం ఇస్తామని చెప్పినా ఫలితం లేకుండాపోయింది. అన్నిస్థానాలు కోరుకునేందుకు అవకాశం లభించలేదు. అందుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు అడ్డంకిగా మారాయి. తక్కువ వైకల్యంతో ప్రత్యేక పాయింట్లు పొందిన టీచర్లకు అన్ని స్థానాలు కోరుకునేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. అయితే 80 నుంచి 100శాతం వైకల్యం ఉన్నవారికి, తాము ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్న వారికి మాత్రం షరతులు విధించారు. మొత్తం ఖాళీల్లో కేవలం నాల్గో వంతు మాత్రమే కోరుకునేందుకు అవకాశం ఇచ్చారు. గతంలో జరిగిన బదిలీల్లో అన్ని స్థానాలకు అవకాశం ఇవ్వగా ఈసారి మాత్రం వీరిపై ఆంక్షలు పిడుగుపడింది. దీంతో వీరు బదిలీల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. : ఉపాధ్యాయుల బదిలీల్లో దివ్యాంగ టీచర్లపై ప్రభుత్వానికి దయలేకుండా పోయింది. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ చికిత్సపొందుతున్న టీచర్లపై కనికరం కరువైంది. గతంలో జరిగిన బదిలీల్లో 40శాతం వైకల్యం ఉన్న వారు, ప్రాణాంతక వ్యాధులకు చికిత్సపొందుతున్న వారిని ప్రాధాన్యత కేటగిరీలో చేర్చి బదిలీల్లో మొదటిగా స్థానాలు కోరుకునేందుకు అవకాశం ఇచ్చారు. అప్పట్లో కొందరు బోగస్ వైద్య ధ్రువీకరణ పత్రాలతో లబ్ధిపొందారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో నిబంధనలను కఠినతరం చేశారు. 80శాతానికిపైన శారీరక వైకల్యం ఉన్నవారు, 100శాతం దృష్టి లోపం ఉన్న టీచర్లకు బదిలీల్లో మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. అంటే బదిలీల్లో పాయింట్లతో సంబంధం లేకుండా వారు కోరుకున్న స్థానాలను కేటాయిస్తారు. 75శాతం దృష్టి లోపం, 70 నుంచి 79శాతం శారీరక వైకల్యం, 70శాతం వినికిడి లోపం ఉన్నవారికి రెండో ప్రాధాన్యత ఇచ్చారు. పునర్వివాహం చేసుకోని వితంతువులు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, అవయవ మార్పిడి, మేజర్ న్యూరోసర్జరీ, వారికి కూడా ప్రాధాన్యత కేటగిరీలో స్థానం కల్పించారు.

# 2న జూనియర్ కళాశాలల పునఃప్రారంభం



జియ్యమ్మవలస, సందేశం టైమ్స్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జూన్ 2న పునః ప్రారంభించ నున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) నాగేశ్వరరావు తెలిపారు. ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు మరో 74 ప్రైవేట్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. కళాశాలలు పునఃప్రారంభమైన మరుసటి రోజే మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఆ రోజు నుంచే కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని వెల్లడించారు. లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యాప్రమాణాల పెంపే లక్ష్యం ప్రభుత్వ కళాశాలల్లో విద్యాప్రమాణాలతో పాటు ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని డీఐఈవో నాగేశ్వరరావు ఆదేశించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ని పట్టణంలో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధ్యాపకుడిగానే కాకుండా ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అను భవం తనకుందని తెలిపారు.

# దారుణంగా కుక్కేసి.. అక్రమ రవాణా

## వ్యాన్‌లో తరలిస్తున్న ఆవులు

## బుడుమూరు వద్ద తొమ్మిది ఆవులతో వ్యాన్ సీజ్



లావేరు, సందేశం టైమ్స్: జిల్లాలో మూగజీవాల అక్రమ ర వాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇరుకైన వాహనాల్లో కుక్కేసి తరలించేస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ నెల 25న అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్లన నవభారత్ జంక్షన్ జాతీయ రహదారి వద్ద ఎచ్చెర్ల పోలీసులు పట్టుకున్నారు. నారా యణవలస నుంచి అలమండకు తరలిస్తున్న 12 ఆవులతో ఓ వ్యాన్, 6 గేదెలతో మరో వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని కొత్తవలస గోశాలకు తర లించారు. తాజాగా నరస న్నపేట నుంచి విశాఖ వైపు తొమ్మిది ఆవులతో వెళ్తున్న వ్యాన్‌ను బుడుమూరు వద్ద లావేరు పోలీసులు అడ్డుకుని సీజ్ చేశారు. నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో వాటిని కొనుగోలు చేసి తరలి స్తున్నట్టు గుర్తించామని ఎస్ఐ జి.లక్ష్మణరావు తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కోరోపురాళ్లు గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ పి.నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి

## ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు అందిస్తున్న సీఐ సూర్యనారాయణ



పలాస,సందేశం టైమ్స్ : కాశీబుగ్గ పోలీసు సర్కిల్ పరిధిలో అన్ని ఆటోలకు క్యూ ఆర్ కోర్ తప్పనిసరిగా అంటించాలని కాశీ బుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టికర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 405 ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు అంటించామన్నారు. రెండు, మూడు రోజుల్లో మిగిలిన ఆటోలకు ఈ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ క్యూర్‌ఆర్‌కోడ్ వల్ల మొబైల్ ఫోన్‌లో స్కాన్ చేస్తే సంబంధిత ఆటో, డ్రైవర్ వివరాలు కనిపిస్తాయన్నారు. దీనివల్ల ప్రయాణికులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుబడిన బెట్టింగ్ ముఠాలు

## వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ కేవీ రమణ, పోలీసుల అదుపులో నిందితులు

## ఉదయం అరెస్టు.. సాయంత్రానికి బెయిల్



శ్రీకాకుళం, సందేశం టైమ్స్ : యువత బలహీనతను ఆసరాగా చేసుకొని.. ఆర్థికంగా నష్టం కలిగించి.. వేలాది కుటుంబాలు రోడ్డున పడేలా చేసిన బెట్టింగ్ ముఠాలను ఎచ్చెర్ల, శ్రీకాకుళం రూరల్ పోలీసు లు పట్టుకున్నారు. మొత్తం ఏడుగురిని అరెస్టు చేసి.. వారి నుంచి సెల్‌ఫోన్లు, కొంత నగదుతో పాటు బెట్టింగ్ లింకులు, ఖాతాలు రాసుకున్న పుస్తకాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ వెంకటరమణ, డీఎస్పీ వివేకానంద వెల్లడించారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామంలోని హనుమాన్ జంక్షన్ వద్ద ఐపీఎల్ (క్రికెట్)లో భారీ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారన్న సమాచారం మేరకు ఉదయం పోలీసులు దాడి చేసి పాకల కిశోర్, కర్రి రవితేజ, బైరి ఉపేంద్ర, దున్న మన్మ?ధరావును అరెస్టు చేశారు. వారి నుంచి ఆరు మొబైల్ ఫోన్లతో పాటు బెట్టింగ్‌కు డబ్బులు కట్టే వారి వివరాలతో కూడిన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే శ్రీకాకుళం మండలం ఒప్పంగి గ్రామం మంత్రివీధిలో నివాసం ఉంటున్న మంత్రి ధనుంజయరావు ఇంటి వద్ద క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్టు వచ్చిన సమాచారంపై పోలీసులు దాడి చేసి పలువురుని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో మంత్రి ధనుంజయరావు, దయాల శ్రీనివాసరావు, సంగీత లక్ష్మి (శ్రీనివాసరావు భార్య)ను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఐదు మొబైల్ ఫోన్లు, రూ.8,500 నగదు, బెట్టింగ్ లావాదేవీలు జరిపిన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. ఒప్పంగి బెట్టింగ్ బ్యాచ్‌లో కీలకంగా ఉన్న శ్రీకాకుళం పట్నంలోని ఏపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్న రొక్కం స్వాతినాయుడు అలియాస్ తనూజ్ పరారీలో ఉన్నారు.

సాయంత్రానికి బెయిల్..

ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసి వారి జీవితాలతో బెట్టింగ్ ఆడేస్తున్న ముఠాలను చాకచక్యంగా పోలీసులు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. బెట్టింగ్ రాయుళ్ల బెయిల్ కోసం కోర్టులో విన్నవించుకోగా స్టేషన్ బెయిల్ పొందవచ్చునని న్యాయాధికారి సూచించారు. దీంతో బెట్టింగ్ రాయుళ్లు తమ సొంత పూచీకత్తుపై స్టేషన్ బెయిల్ పొందారు.

# షార్ రోడ్డు నందు పూడికతీత పనులను ప్రారంభ



సూళ్లూరుపేట, సందేశం టైమ్స్: సూళ్లూరుపేట పట్టణంలో షార్ రోడ్డు పరిధిలోని మురుగు నీటి కాలువల్లో సిల్ట్ (పూడికతీత) పనులు ప్రభుత్వ ఆదేశాలు మేరకు తుఫాను నీటి పారుదల (స్టార్మ్ వాటర్ డ్రైనేజ్) మరియు వర్షకాలం దృష్టిలో ఉంచుకొని షార్ రోడ్డు నందు పూర్తిస్థాయిలో మురికి కాలువల్లోని పూడిక మొత్తాన్ని తొలిగించడం ప్రారంభించారు. తద్వారా రానున్న వర్షపు నీరుకు కూడా ఇబ్బందికి తావులేకుండా మురికి కాలువలు నందు నీరు ప్రవాహం సజావుగా సాగుతుందని మునిసిపల్ కమిషనర్ కే.చిన్నయ్య తెలిపారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,మరియు శానిటరీ మేస్త్రీలుపాల్గొన్నారు.

# విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకే యువికా



సూళ్లూరుపేట, సందేశం టైమ్స్: విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన కల్పించి యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇస్రో ఆధ్వర్యంలో యువికా (యువ విజ్ఞాన కార్యక్రమం) నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ అన్నారు. ఈ నెల 19న ప్రారంభమైన యువికా – 2025 (యువ విజ్ఞాన కార్యక్రమం) ముగింపు వేడుకలను షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో ఘనంగా నిర్వహించారు. 12 రోజుల పాటు షార్ కేంద్రంలో జరిగిన యువికా కార్యక్రమానికి ఏపీ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 49 మంది విద్యార్థులు హాజరయ్యారు. అంతరిక్ష ప్రయోగాలు, నమూన ఉపగ్రహాలు, రాకెట్ల రూపకల్పన, అంతరిక్ష పరిజ్ఞానంపై సీనియర్ శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించారు. ఇస్రోకు యువ ఇంజినీర్లు ఎంతో అవసరమని, రానున్న రోజుల్లో దేశ భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందని ఆర్ముగం రాజరాజన్ అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు షార్ డైరెక్టర్ క్షుణ్ణంగా సమాధానమిచ్చారు. వారిని అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు.

# క్షయవ్యాధి రహిత పంచాయతీగా సుద్దకురవ తండా



యర్రగొండపాలెం, సందేశం టైమ్స్: పుల్లలచెరువు మండలానికి చెందిన సుద్దకురవ తండా గ్రామం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో విశేషంగా నిలిచింది. ఈ గ్రామం క్షయవ్యాధి రహిత పంచాయతీగా ఎంపికై జిల్లాకు గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణంలో ఏర్పాటు చేసిన పురస్కార ప్రదానోత్సవంలో కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి, క్షయవ్యాధి నియంత్రణాధికారి ముఖ్య అతిథులుగా హాజరై బి వెంకటేశ్వర్లు నాయక్‌కు స్మృతిచిహ్నం, ప్రశంసాపత్రంతో అవార్డు అందజేశారు. సుద్దకురవ తండాలో క్షయవ్యాధి నివారణకు గ్రామస్థాయిలో తీసుకున్న చర్యలు, ప్రజలకు వివరించిన అవగాహన కార్యక్రమాలు, బాధితులకు సకాలంలో చికిత్స అందించడంలో తీసుకున్న ముందు జాగ్రత్తల్ను ఆయనకు ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. గ్రామంలో క్షయవ్యాధి కేసుల గుర్తింపు, చికిత్సలో పాలుపంచుకున్న ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్ల కృషిని అధికారులు కొనియాడారు. గ్రామస్థాయిలో ప్రజల సహకారం, నాయకత్వంలో చూపిన స్ఫూర్తిదాయక చర్యలతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ ఇది మా గ్రామ ప్రజల ఐక్యత, సమిష్టి కృషి ఫలితమని అన్నారు. ఆరోగ్య పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, తాము తీసుకున్న కృషికి ఈ రకమైన గుర్తింపు లభించటం ఆనందంగా ఉందని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రొద్దుటూరు సందేశం టైమ్స్: రానున్న వర్షాకాలం నేపథ్యం లో సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్క రూ అప్రమత్తంగా ఉండాలని కామ నూరు పీహెచసీ వైద్యాధికారి డాక్టర్. హానీఫ్ బాబా పేర్కొన్నారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా సోములవారి పల్లి పంచాయతీ పరిదిలోని పెన్నాన గర్, ఈశ్వరరెడ్డి నగర్‌లో దోమకాటు- ఆరోగ్యానికి చేటు అనే నినాదంతో ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. మలే రియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ దోమల వలన వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, పరిసరాల శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్ వరప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ చంద్ర శేఖర్, ఏఎనఎంలు ఉమారాణి, వీరమ్మ, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006